



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 142 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శుక్రవారం 15 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం




- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్య్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(సమయజ్యోతి):**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు.

మిగతా 2 లో



## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**నాగపూర్,ఆగస్ట్14(సమయజ్యోతి):**

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

తక్షణ సహాయ చర్యలకు సింద్దం కావాలి

సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.






మొదటిపేజీ తరువాయి

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు. ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం÷-ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

**రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా**

**అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు**

**అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు**

**మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్**

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

## సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిలిపివేత- సిఎం ఓమర్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్,ఆగస్ట్14(సమయజ్యోతి):

కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల చోటు-చేసుకున్న విషాదంతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరగాల్సిన 'ఎట్ హోం' టీ- పార్టీని రద్దు చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిలిపివేయాలని నిర్ణయించినట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ప్రసంగం, మార్చ్ ఫాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయని తెలిపారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో ఒమర్ అబ్దుల్లా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులను ఆయనకు వివరించానన్నారు. ఈ ఘటనకు సంబంధించిన కచ్చితమైన సమాచారం ఇప్పుడిప్పుడే అందుతోందన్నారు. తాజా పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలతో షేర్ చేసుకుంటామన్నారు. కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా చోటుచేసుకున్న మెరుపు వరదలు పెను విషాదం రేపాయి. ఈ ఘటనలో 46 మృతదేహాలను వెలికి తీసినట్లు- అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద ఇంకా అనేకమంది చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్నట్లు- తెలిపారు.

# బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ఆయన గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద బీడీ కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు.కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ అండ్ డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్, క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు. నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూ.లు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూ.లు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూ.లు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూ.లు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూ.ల ఉపకార వేతనం అందుతుందని అన్నారు. 1 నుంచి 10వ తరగతీ వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు, ఇంటర్ పై చదువు చదివే విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హత



గల బీడీ కార్మికుల పిల్లలందరు %ంఎష్ట్రశీశ్రీఖతీంష్ట్రఐజూం.ష్త్రశీజ.ఱఅ%, జాతీయ స్కాలర్షిప్ కోర్ట్ నందు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్, ప్రధాన సీనియర్ వైద్య అధికారులు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా.మహేం దేర్, డా.మధుకర్, డా.వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డిపిఓ షరీపుద్దీన్, అదనపు డిఆర్డిఏ శ్రీనివాస్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కృష్ణాష్టమి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలోని శ్రీ భాష్యం పాఠశాలలో గురువారం కరస్పాండెంట్ భూస రత్నాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలతో నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.




# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మేనల్లుడి వివాహం విజయవాడలో జరిగింది. ఈ పెళ్లికి హాజరైన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూడ చైర్మన్ కేశ వేణు, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ఆర్మూర్ ఏబి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు.



# శరవేగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ

## :కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

### కలెక్టర్ ఆదేశాల మేరకు 2బీ.హెచ్.కె సముదాయాలను పరిశీలించిన అధికారులు

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 14 :

జిల్లాలో రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్ళను అర్హులైన లబ్దిదారులకు కేటాయించేలా శరవేగంగా ప్రక్రియ చేపడుతున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు గురువారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, రోడ్లు %-% భవనాల శాఖ డీ.ఈ రంజిత్, హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ సముదాయాన్ని సందర్శించారు. అందుబాటులో ఉన్న వసతులు, సదుపాయాలను పరిశీలించి, స్థానికంగా నెలకొని ఉన్న స్థితిగతులను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఐ.డీ.ఓ.సీ పక్కన, నాగారం ప్రాంతాలలో గల 900 డబుల్ బెడ్ రూమ్ లను లబ్దిదారులకు కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా అర్హులను గుర్తించి ఆమోదం నిమిత్తం జిల్లా ఇంచార్జి మంత్రికి లబ్దిదారుల జాబితా పంపుతామని అన్నారు. ప్రధానంగా ఇల్లు, నివేశన స్థలం లేని నిరుపేద కుటుంబాలు, సఫాయి కర్మచారీలు, వితంతువులు, ఒంటరి మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు



సూచించారు. కాగా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సముదాయాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనకు కూడా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు విషయమై ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు అందాయని, సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో పట్టిష్ట చర్యలు తీసుకోవాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు, వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నగదు ప్రోత్సాహక బహుమతికి ఎంపికైన బాల్కొండ విద్యార్థి



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ


స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో టెన్త్, ఇంటర్ టాపర్లకు పదేశి వేల నగదు ప్రోత్సాహక బహుమతులూ ఇద్దరు అమ్మాయిలకు ఇద్దరు అబ్బాయిలకు అందజేయనుంది. 574 మార్కులతో జిల్లా టెన్త్ టాపర్ గా నిలిచి, బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కోల దినేష్, నిజామాబాద్ పోలీస్ గ్రౌండ్లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకం అందుకోనున్నారని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సందడి చేసిన కృష్ణ గోపికలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

కృష్ణాష్టమి పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మదర్ తెరిసా హైస్కూల్లో గురువారము కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో రెండు పాఠశాల విద్యార్థులు గోపికలు కృష్ణ వేషధారణలతో సందడి చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని విద్యార్థులు పోటీపడి రక్తి కట్టించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే రామలక్ష్మి ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి నరసింహారెడ్డి లు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రి

## సంపాదకీయం

# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డి కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుంటూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# అమరుల కృషి,పట్టుదల, త్యాగం వల్లే స్వాతంత్రం.



సమయజ్యోతి ప్రత్యేకం

ఎందరో అమరవీరుల, యోధుల త్యాగఫలమే మనకు ఈనాడు లభించిన ఈ స్వేచ్ఛ, స్వాంతంత్ర్యాలు .ప్రతి ఏడాది మన భారతీయులంతా ఎంతో ఘనంగా, అట్టహాసంగా జరుపుకునే పండుగే ఈ ఆగస్టు 15 జెండా పండుగ. బ్రిటిష్ వారి ద్రాస్య శృంఖలాల నుంచి, కబంద హస్తాల నుంచి మన భారతదేశాన్ని బంధవిముక్తులు గావించి చాలా సగర్వంగా భారతీయులు తమ స్వేచ్ఛ స్వాంతంత్ర్యాలను సంపాదించుకున్నారు. అయితే ఈ శుభ సందర్భం కోసం, ఈ చారిత్రాత్మిక రోజు కోసం, భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకు ఎందరో అమర వీరులు, స్వాంతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, జైళ్లలో మగ్గి, బ్రిటిష్ పోలీసువారి లాఠీ దెబ్బలు తిని మరీ ఈ గొప్ప కార్యాన్ని, వెలకట్టలేని విజయాన్ని ఈ కోట్లాదిమంది భారతదేశ ప్రజానీకానికి కట్టబెట్టడం తో కృత కృత్యులయ్యారు. ఈ చిరస్మరణీయ,అసాధారణ విజయం వెనుక ప్రతి భారతీయుడు తమ వంతు పాత్రను అంతో ఇంతో పోషించారు అనే మాట ఎవరు కాదనలేని వాస్తవం. ఈ జెండా పండుగ ప్రత్యేకత ఏమంటే కుల,వర్గ,జాతి మతాలకు అతీతమైనది. ఈ సందర్భంగా ప్రతి భారతీయుడు సోదరభావం తో కలిసి మెలిసి ఈ పర్వదినాన ఆనాటి మధుర శృతులను, స్వాంతంత్ర్య స వ ం ం యా ా ద ం ల పోరాటపటిమను, నిస్వార్థ సేవలను ఒక్కసారి మననం చేసుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్క భారతీయుని భుజస్కందాలపై ఎంతైనా ఉంది. ముఖ్యంగా మన జాతిపిత అహింసావాది స్వర్గీయ శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ సెలవిచ్చినట్లుగా ' ప్రతి భారతీయ స్రీ అర్ధరాత్రి నడిరోడ్డుపై స్వేచ్ఛగా నడయాడినప్పుడే, సంచరించినప్పుడే నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు మనకు లభించినట్లు ' అన్న ఎంతో అమూల్యమైన, విలువైన మాటలను ఒక్కసారి స్ఫూరణకు తెచ్చుకొని అలాంటి ఆరోగ్యకరమైన, సుభిక్షమైన వాతావరణాన్ని మన భారతదేశం లో కల్పించేందుకు ప్రతి ఒక్కరు ఒక సైనికునిలా, మడమ తిప్పని యోధునిలా పని చేయాల్సిన ఆవశ్యకత, గురుతర బాధ్యత మన భుజస్కంధాలపై ఎంతైనా ఉంది. ఏదిఏమైనా ఆనాడు మనకు ఆ మహానుభావులు,అంచెలంచెల దేశభక్తే పరమావధిగా జీవించిన దార్శనికులు, గొప్ప వ్యక్తులు అందించిన ఈ సుమధుర ఫలాలే మనం ఈనాడు కోట్లాది మంది భారతీయులు స్వేచ్ఛగా జీవించేందుకు దోహదపడ్డాయి అనే నగ్న సత్యాన్ని ఏ ఒక్కరు మరువరాదు. ఇదే ఆ మహోన్నత దేశభక్తులకు త్యాగధనులకు మనమిచ్చే నిజమైన,ఘనమైన నివాళి, జైహింద్. జయహో భారతమాతాకి జై,హమారా భారత్ మహాన్! జాతీయ జెండా నియమాలులి ఆగస్టు 15 న 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలనుసి దేశ వ్యాప్తంగా జాతీయ జెండాలను ఎగుర వేయడం జరుగుతూ వుంది. .చాల వరకు ఈ రోజులలో జాతీయ జెండా నియమాలు తెలియని వారు ఎందరో వున్నారు..కావున ఈ నియమాలు అందరూ తెలుసుకుని పాటించుధాం.2002 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గెజిట్ లోని ముఖ్యమైన విషయాలు ఇలా ఉన్నవి.జెండా ఎగురవేయడంలో నియమాలు తెలిసో తెలియకో కొన్ని లోటుపాట్లు జరుగుతున్నవి.కాగా రాజ్యాంగా స్ఫూర్తికి విరుద్ధంగా కొన్ని కార్యక్రమాలు చేయటం కూడా జరుగుచున్నది. జెండా కోడ్ ప్రకారం సెక్షన్ 5 రూల్ ప్రకారం రిపబ్లిక్ డే, ఇండిపెండెన్స్ డే సంధర్భంగా జెండాలో పూలు పెట్టి ఎగుర వేయవచ్చు.

### జెండా ఎవరు ఎగుర వేయాలనేది ఒక సమస్య.

1.విధాన నిర్ణాయక సంస్థలు,(బాధ్యులు ప్రధాని,ముఖ్యమంత్రి, జిల్లా పరిషత్ చైర్మెన్,గ్రామ సర్పంచు మొదలగు వారు).
2.కార్యనిర్వహణ సంస్థలు.(రాష్ట్రపతి, గవర్నర్ కలెక్టర్ యం.పి.డి.ఓ,యం.ఆర్.ఓ , హెడ్ మాష్టర్ (ప్రిన్సిపాల్) అనేవి ఈ విధంగా రెండు రకాలు.
3.పాఠశాలలు, కాలేజీలు కార్యనిర్వహణ సంస్థలు. కావున పాఠశాల్లో 15 ఆగష్టు, 26 జనవరిలనందు ప్రధానోపాధ్యాయులే.జాతీయ జెండాను ఎగుర వేయాలి.

**సాధారణ నియమాలు.**

1.జాతీయ జెండా చేనేత ఖాది,కాటన్ గుడ్డతో తయారైనది ఉండాలి.
2.జెండా పొడవు 3:2 నిష్పత్తిలో ఉండాలి. 6300%ఇ%4200 మి.మీ. నుండి 150%ఇ%100 మి.మీ.వరకు మొత్తం 9 రకాలుగా పేర్కోనడం జరిగింది.
3.ప్లాస్టిక్ జెండాలు అసలే వాడరాదు.
4.పై నుండి క్రిందకు 3 రంగులు సమానంగా ఉండాలి.
5.జెండాను నేలమీదగాని, నీటి మీద పడనీయరాదు.
6..జెండాపై ఎలాంటి రాతలు,సంతకాలు, ప్రింటింగులు ఉండరాదు.
7.జెండా ఎప్పుడూ నిటారుగా ఉండాలి.కిందికి వంచకూడదు.
8.జెండాను వడిగా,(వేగంగా) ఎగురవేయాలి.
9.జెండాను ఎగురవేయడం ,మరియు దించడం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం లోపున చేయాలి.
10.జెండా మధ్యలోని ధర్మచక్రంలో 24 ఆకులుండాలి.
11.జెండా పాతబడితే తుడుపు గుడ్డగా మాత్రం ఎట్టి పరిస్థితులలో ఉపయోగించరాదు. అది నేరం..దానిని కాల్చివేయాలి.ఎక్కడంటే అక్కడ పడ వేయరాదు.
12.ఒకవేల వివిధ రకాల జెండాల పక్కన ఎగుర వేయవలసి వచ్చినచో జాతీయ జెండా మిగతా వాటికంటే ఎత్తుగా ఉండాలి..
13.జెండాను ఎగుర వేయునపుడు జాతీయనాయకుల ఫోటోలు ఉంచాలి.
14.జెండాను ముందుగా 1,2 సార్లు పరిశీలించుకోవాలి. ఎక్కించి దించడం, మరల ఎక్కించడం చేయరాదు.
15.జెండా పోల్ నిటారుగా ఉండాలి.వంకరగా ఉండరాదు.కొన్ని సార్లు విరిగిన సంధర్భాలు జరిగినవి.జాగ్రత్త వహించాలి.
16.విద్యార్థుల జేబులకు ఉంచే చిన్న జెండాలు కింద ఎక్కడంటే అక్కడ పడ వేయనీయరాదు. వాటిని తొక్కనీయరాదు.వాటిని వీలయితే అన్ని ఏరి కాల్చి వేయాలి. పిల్లలకు తప్పని సరిగా జెండా నియమాలు చెప్పి పాటింప చేయాలి.జాతీయ గేయం పాడునపుడు పాటించే నియమాలు చెప్పాలి.
17.వీలైనంత వరకు పురికోసలకు కట్టే పరారలకు త్రివర్ణ పతాకాలను (చిన్నవి) అతికించరాదు.రంగు రంగుల కాగితాలు మాత్రమే అతికించాలి.రెడీమేడ్ ప్లాస్టిక్ వి త్రివర్ణ పతాకాలు కడుతున్నాం వాటిని కూడా వాడరాదు.

భారత జాతీయ పతాకంలో గల అశోక చక్రం దాని వివరాలు:
అశోకచక్రం, ధర్మచక్రం ఇందులో 24 ఆకులు (స్పోక్స్) గలవు. అశోక చక్రవర్తి (273 - 232 క్రీ.పూ.) పరిపాలనా కాలంలో తన రాజధానియగు సారనాథ్ లోని అశోక స్థంభం యందు ఉపయోగించాడు.నవీన కాలంలో ఈ అశోకచక్రం,మన జాతీయ పతాకంలో చోటుచేసుకున్నది. దీనిని 1947 జూలై 22 న, పొందుపరచారు. ఈ అశోకచక్రం, తెల్లని బ్యాక్-గ్రౌండ్ లో ' నీలి ఊదా' రంగులో గలదు.ప్రఖ్యాత 'సాండ్-స్టోన్' (ఇసుకరాయి) లో చెక్కబడి 'నాలుగు సింహాల' చిహ్నం.సారనాథ్ సంగ్రహాలయంలో గలదు.ఇది అశోక స్థంభం పైభాగాన గలదు. దీని నిర్మాణ క్రీ.పూ. 250 లో జరిగినది. భారత ప్రభుత్వము, దీనిని తన అధికారిక చిహ్నంగా గుర్తించింది.డిజైను వెనుక గల చరిత్ర మరియు కారణాలు.
ఈ అశోకచక్రం, అశోకుడి కాలంలో నిర్మింపబడినది.
చక్ర' అనేది సంస్కృత పదము, దీనికి ఇంకో అర్థం, స్వయంగా తిరుగుతూ, కాలచక్రంలా తన చలనాన్ని పూర్తిచేసి మళ్ళీ తన గమనాన్ని ప్రారంభించేది 'గుర్రం' ఖచ్చితత్వానికీ మరియు 'ఎద్దు' కృషికి చిహ్నాలు.


**ఈ చక్రంలో గలబి 24 ఆకులు (స్పోక్స్), 24 భావాలను సూచిస్తాయి.**

1. ప్రేమ
2. ధైర్యము
3. సహనం
4. శాంతి
5. కరుణ
6. మంచి
7. విశ్వాసం
8. మృదుస్వభావం
9. సంయమనం
10. త్యాగనిరతి
11. ఆత్మార్పణ .
12. నిజాయితీ .
13. సచ్ఛీలత.
14. న్యాయం
15. దయ.
16. హుందాతనం.
17. వినమ్రత .
18. దయ
19. జాలి
20. దివ్యజ్ఞానం
21. ఈశ్వర జ్ఞానం
22. దైవనీతి (దివ్యనీతి)
23. దైవభీతి (దైవభక్తి)
24. దైవంపై ఆశ/ నమ్మకం/ విశ్వాసం

ఈ ఇరవైనాలుగు ఆకులు (స్పోక్స్), 24 గంటలూ భారత ప్రగతిని సూచిస్తాయి.ఈ నియమాలను ఖచ్చితంగా అందరం పాటించుధం. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంధాం.దేశ భక్తి ని చాటుకుంధం.దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులయిన జాతీయ నాయకులను,వారి త్యాగాలను స్మరించుకుందం.. జై హింద్,జై భారత్....

"కామిడి సతీష్ రెడ్డీ,,జయశంకెర్ భూపాలపల్లి జిల్లా. (ఆగష్టు 15 న 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా)9848445134.. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

# అంతర్గత రోడ్లు బాగు చేసిన కాలనీ వాసులు



**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 14 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో వర్షాలకు రోడ్లు బురదమయంగా ఉన్నవి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పాటించుకొని కారణంగా కాలనీ వాసులు ఎడ్ల బండ్ల పై సమీపంలోని గుట్టకు వెళ్ళి రాళ్ళు తీసుకొచ్చి బురద రోడ్డు పై వేసి చదును చేయడం జరిగింది గ్రామాలను పట్టించుకునే ప్రథమ పౌరుడు సర్పంచులు లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు నిధులు విడుదల చేయడం లేదు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల కు ఎన్నికలు నిర్వహించాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇకనైన తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు వాపోతున్నారు

# ఉల్లాసంగా కృష్ణష్టమి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో ని కృష్ణవేణి ఉన్నత పాఠశాల లో గురువారం కృస్ణాష్టమి వేడుకలను ఉల్లాసంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యర్తిని, విదర్థులు గోపికలు, శ్రీ కృష్ణడి వేషాదరులను వేసి దండియా లను ఆడారు. తరగతి వారీగా ఉటిలను కొడుతూ అతితులను అలరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ ఆకుల లక్సమాన్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, సూపర్ వైజార్ రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కృష్ణాష్టమి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి పాఠశాలలో గురువారము అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు దాకూరి నాగరాజు, కోశాధికారి కాల్వ బాలాజీ, గోపిశెట్టి సంతోష్, సలహాదారులు గందె రమేష్, కోయ రాము పాల్గొన్నారు



# గ్రంథాలయం ఏర్పాటు కై వినతి

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 14 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న గ్రంథాలయ భవనం శితిలావస్థకు చేరుకుంది. సరైన సదుపాయాలు లేక మండలం లోని పాఠకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉన్నందున నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేయాల్సిందిగా గురు వారం నాడు ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ని కలిసి బజార్ హత్నూర్ యువకులు గురువారం ఆయన నివాసం లో విన్నవించడం జరిగింది. దీనికి చైర్మన్ మల్లెపూల నర్సయ్య సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం చైర్మన్ మల్లెపూల నర్సయ్య ని శాలువా తో ఘనంగా సన్మానించడమైంది. గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు

## క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ



**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 14 :** జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారు తున్నాయని అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శిం చారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. ఖానాపూర్ సమీపంలోని డ్రైనేజీని, నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, తీన్ కమాన్ నుండి ఐ.డీ.ఓ.సి వరకు గల డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా అవసరమైన చోట మురుగు కాల్వల నిర్మాణాల కోసం ప్రతిపాదనలను పంపాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున తక్షణమే జేసీబీలు పెట్టి, డీ-సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని అన్నారు. నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారు తున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్, సీ.పీలు సందర్శించి, నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో వర్షాల వల్ల నెలకొని ఉన్న తాజా పరిస్థితులను పరిశీలించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఈ.ఈ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

## మంత్రులు పొంగులేటి, తుమ్మల

## సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష




**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 14 :** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసు కోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 23మి. మీ వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని శ్రీరాంసాగర్ రిజార్వాయర్ కు కూడా తక్కువగానే ఇన్ ఫ్లో వస్తోందని, 80.5 టీఎంసీ ల పూర్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో గురువారం నాటికి 45 టీ.ఎం.సీల వరకు నీరు నిలువ ఉందని, పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని ఖాళీ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని ప్రజలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది 100 మంది అందుబాటులో ఉన్నారని అన్నారు. వీరితో పాటు శిక్షణ పొందిన మరో 20 మందితో కూడిన పోలీస్, ఫైర్ సిబ్బంది ఉన్నారని, ఒక బృందాన్ని మెదక్ జిల్లాలో సహాయక చర్యల కోసం పంపించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డి.. పాత్రికేయులకు భీమా కార్డులు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పాత్రికేయులకు భీమా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్లమెంటరీ నియోజకవర్గ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయంత్ కుమార్, పాత్రికేయులు భద్రాచలం, మల్లికార్జున్ తవుటు వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# రాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన వరి పంట

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కున్సీ గ్రామానికి చెందిన జుట్ల నాగప్ప తండ్రి దేవేంద్రప్ప అనే రైతు నాలుగెకరాల వరి పొలం నీట మునిగిపోయింది అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సంగంబండ రిజర్వాయర్ నుంచి వచ్చిన కెనాల్ తెగిపోయి నీరు మొత్తం నా పొలంలోకి వచ్చి నా వరి పంట నాశనమైపోయిందని అన్నారు. మండల అధికారులు స్పందించి నీట మునిగిన పంట పొలాన్ని పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరారు.



# ముగిసిన ఎస్ వి ఈ పి మెన్ సి ఆర్ పి లకు శిక్షణ.

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 14

బజార్ హత్నూర్ బోథ్



క్షేత్రస్థాయిలో జీవనోపాదుల ను గుర్తించి గ్రామీణ ప్రాంతాల లోని నిరుపేద స్వయం సహా యక సంఘాలకు స్వయం ఉ పాధి, జీవనొపాదులు కల్పిం చడమే ఎస్విఈపి ముఖ్య ఉ ద్దేశమని డిఆర్డిఏ అడిషనల్ డి ఆర్ డి ఓ జాదవ్ గోవిందరావు అన్నారు.గత ఏడు రోజుల నుంచి ఎస్ వి ఈ పి బోథ్ బి ఆర్ సి క్లస్టర్ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్ హత్నూర్, మెడిగూడి, క్లస్టర్ పరిధిలోని మేడ్ సి ఆర్ పి లకు గత ఏడు రోజుల నుంచి నిర్మల్ జిల్లా సా రంగాపూర్ మండలంలోని దు ర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణంలో శిక్షణ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా అడిషనల్ ఏపీ డి జాదవ్ గోవిందరావు మాట్లాడు తూ గత ఏడు రోజుల నుంచి ఇచ్చిన శిక్షణను ఇష్టపడి, కష్ట పడి పనిచేసి సంఘంలోని పేద నిరుపేద మహిళలను గుర్తించి గ్రామాలలో కావలసిన జీవనో పాదుల సర్వేను పూర్తి చేసి గ్రా మీణ ప్రాంతాలలో ట్రేడ్ ఇన్, ట్రేడ్ అవుట్, ఆ గ్రామానికి సం బంధించిన పటం వేసి గ్రామం లో నివసిస్తున్న ప్రజలకు ఆ గ్రా మంలో అందుబాటులో ఉన్న వ్యాపార వివరాలు సేకరించా లని, ఆ గ్రామాలలో దొరకని వస్తువు ల కోసం ఈ గ్రామానికి ఎన్ని కి లోమీటర్లు వెళ్తున్నారో పూర్తిగా విశ్లేషించాలని సూచిం చారు. అదే గ్రామంలో ఉన్న పే ద,నిరుపేద మహిళలకు ఎస్ వి ఈ పి బ్యాంకు లింకేజీ, స్త్రీని ధి రుణాలత గ్రామీణ ప్రాంతా ల్లో నివసిస్తున్న నిరుపేద మహి ళలకు ఆర్థిక తోడుపాటు అం దించి ప్రతి మహిళను వ్యాపా రులుగా తీర్చే గురుతర బాధ్య త సిఆర్పిలపై ఉంటుందని అ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్ టి కులాలలో చాలా మంది నిరుపేద మహిళలు ఉ న్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవసరమన్న జీవనొ పాదాలను గుర్తించి, జీ వనపాథికి అర్హత ఉన్న మహిళ లకు ఆర్థిక తోడ్పాటు అందిం చాలని అన్నారు. నిర్మల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గో పాల్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు నుంచి తీ సుకుంటున్నా రుణాల ఆర్థి కంగా బలోపేతం బాధ్యత సీసీ లు వివోఏలపై ఉందని అన్నా రు. చాలా సంఘాలు బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని తిరి గి సక్రమంగా రిపేమెంట్ చేయ డం లేదని అన్నారు. క్షేత్రస్థా యిలో కేవలము సంఘాలు రుణాలు తీసుకోవడానికి మా త్రమే ఏర్పాటు చేస్తున్నారని, పంచ సూత్రాలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు శిక్షణ తీసుకుంటున్న సిఆర్పి లకు. ప్రతి గ్రామ సం ఘానికి సమావేశాలు ప్రార్థన పరిచయాలు పొదుపులు అం తర్గత అప్పులు వసూలు చేయడం, తిరిగి అప్పులు అ ప్పుకు ఇవ్వడం, పుస్తక నిర్వ హణ, ఈ పంచ సూత్రాలు ప్రతి సంఘానికి రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఈ బ్యాంకులో అ యినా ఇవ్వకపోతే తనకు ఫి ర్యాదు చేయాలని అన్నారు. నిర్మల్ జిల్లా ఇండస్ట్రియల్ మేనేజర్రె నర్సింహారెడ్డి మాట్లా డుతూ మాట్లాడుతూ మైక్రో స్మాల్ అవగాహన కల్పించ ని ర్మల్ జిల్లాలో ఎవరైనా ఇండస్ట్రియల్ పెట్టేవారు ఉంటే కావలసిన పరికరాలు రా మెటీరి యల్ గ్రామీణ ప్రాంతాల లో ఎక్కడ లభిస్తాయి అని అన్నా రు. గ్రామీణ ప్రాంతాలలో 20 లక్షల వరకు అప్పు తీసుకున్న స్వయం సహాయక సంఘ స భ్యులు వారు నివసించే ప్రాం తాలలో రకరకాల భిన్నమైన గిరిజన మహిళలు ఉత్పత్తి ఆహార పదార్థాలకు రాబోయే రోజుల్లో భారీగా డిమాండ్ ఉం టుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బోథ్ ఎస్వి ఇ పి ఎ పి యం గణేష్ పవర్, ఉట్నూర్ ఎస్ వి వి పి బ్లాక్ ఏపీఎం మాధవ్, టి ఓ టి ట్రేట్క నర్లు మాళవిక మౌనిక, రాధిక, ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఈ ప్రాజెక్టు మేనేజర్ తదితరులు పాల్గొ న్నారు.

# ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



భారీ వర్ష సూచన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉందో? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర.. స్వాగతించిన కాంగ్రెస్ శ్రేణులు

సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మద్దిచంద్రకాంత్రెడ్డి పండ్ల రాజు కలిసి, ఘన స్వాగతం పలికారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ జిల్లా కార్యాలయం వరకు యాత్ర సాగింది. ఈ సందర్భంగా యాత్ర కాగడను అందుకొని, కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశం సంఘటితం కోసం కృషి చేశారని కొనియాడారు. యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేశారు. టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి యువతరం ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ పురోగతికి పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, సుతారి రమేష్, నౌసిలాల్, జనగామ రాజు, రాజా గౌడ్ , గుడుగుల శ్రీనివాస్, ఐరేని సందీప్, సిరాజుద్దీన్, కన్నయ్య, గోనే శ్రీనివాస్, తేజ ప్రసాద్, సిద్ధిక్ , అజ్మత్, ప్రసన్న, రవీందర్ గౌడ్, లడ్డు, బట్టు మోహన్, జొన్నల నర్సింలు, అతిక్, ఖదీర్ , శంకర్, హొసన్న, ప్రవీణ్ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అధ్యక్షుడు గులాం మొహిద్దిన్ మృత్తి పట్టణ ముస్లింలకు తీరని లోటు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

మందమర్రి మార్కెట్ అస్ర మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ గులాం మోహిద్దీన్ (53) మృత్తితో పోరాడి మంగళవారం రాత్రి హైదరాబాద్ లో మృతి చెందాడు గులాం మోహిద్దీన్ మరణ వార్త తెలియడంతో అస్ర మజీద్ కమిటీ సభ్యులు, మందమర్రి ముస్లింలు అధిక సంఖ్యలో మృతుని ఇంటికి చేరుకున్నారు. మస్జిద్ పెద్దలు మాట్లాడుతూ గులాం మోహిద్దీన్ మృతి పట్ల మాకు తీరని లోటని ప్రతి మనిషి చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మంచి అలవాట్లు, భవిష్యత్తు గురించి పిల్లలకు చెప్తూ ఉండేవాడని, సేవ గుణంతో మంచి మార్గంలో నడవాలని చెప్తూ ఉండేవాడని అన్నారు. గులాం మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అయ్యాక మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చి గూలంతో మాట్లాడే టప్పుడు అతని వాక్చాతుర్యం చూసి రాజకీయంలోకి రావాలంటూ ఆహ్వానించేవారని తెలిపారు. ఏ సమయంలో నైనా కష్టం ఉందంటే డ్యూటీ లో ఉన్నప్పుడు తప్ప, డ్యూటీలో లేనప్పుడు పది నిమిషాల్లో వచ్చేవాడని తెలిపారు. అలాంటి వారు మృతి చెందాడు అంటే మాకు మందమర్రి ముస్లింలకు తీరని బాధ, తీరనిలోటని అన్నారు.



# బిజెపి బూత్ సంపర్క్ అభియాన్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గం బోదేపల్లి గ్రామంలో గురువారం బిజెపి మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి, ఇంటింటికి తరలి వెళ్లి, మోడీ 11 సంవత్సరాల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతి విశేషాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, ఉపాధ్యక్షులు కాల రవి, మాజీ ఎంపీటీసీ లింగాగౌడ్, కిసాన్ మోర్చా జిల్లాకార్యవర్గ సభ్యుడు తోట చిన్నయ్య, నాయకులు ఆరెపల్లి నర్సయ్య, సుంకం శ్రీనివాస్, ఐరా ప్రవీణ్, తోట నవీన్, బండారి భూమేష్, రొండ్ల ప్రశాంత్, బండి శేఖర్, నల్ల మోహన్, ఠాకూర్ రాము, గంగారాజుల ఆనంద్, దేవేందర్, పిప్పెరా వినోద్, లింగం, రాంకిషన్, మధు, విష్ణు, అరే శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా శ్రీ కృష్ణ జన్మ దిన వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రం లోని శాంభవి ఉన్నత పాఠశాలలో గురువారము పాఠశాల చైర్మన్ మధుసూదన్ రాజు బొట్ల, కరెస్పాండంట్ రవీన్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలను నేత్రపర్వంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ గోపికలు వేషధారణతో దాండియా కోలాటలు ఆడి, ఉట్టి కొట్టారు. ప్రిన్సిపాల్ ఇంద్రాణి బొట్ల, వైస్ ప్రిన్సిపాల్ మంజుల బొట్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ ఆవరణలో ఉదయం తొమ్మిదిన్నరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పతాకావిష్కరణ చేయనున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో చేపట్టారు.



# ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

## ఆధారాలు ఉంటేనే అఫిడవిట్ ద్వారా తెలియ చేయాలి

## రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(సమయజ్యోతి):**

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు- చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహ్వలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

## మైనర్ బాలికపై అత్యాచారం..హత్య కేసులో ఉరిశిక్ష

**నల్గొండ,ఆగస్ట్14(సమయజ్యోతి):**

నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమ్మ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మా ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

# మాచైల్ మాతా యాత్ర మార్గంలో విషాదం

## క్లౌడ్ బస్ట్ తో 12మంది మృతి

**శ్రీనగర్,ఆగస్ట్14(సమయజ్యోతి):**

జమ్మూ కాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం మేఘ విస్పటనం సంభవించింది. ఆ క్రమంలో 12 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యలో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# ట్రంప్ సుంకాలకుకారణాలు అనేకం

## కేవలం రష్యాతో చమురు బేరం మాత్రే కాదు - విశ్లేషకుల లోతైన అంచనా

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(సమయజ్యోతి):**



ట్రంప్ భారీ సుంకాల విధింపు వెనక అనేకానేక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. కేవలం రష్యా (నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారనడానికి లేదంటున్నారు. ఇదొకకారణం మాత్రమేనని, అలాంటివి ఎన్నో ఇప్పుడు ఆన ముందుకేసుకుని ఉన్నారని అంటున్నారు. ట్రంప్ సుంకాల విధింపుపై భారత మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్- పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణలో ఎవరి ప్రమేయం లేదని న్యూదిల్లీ పేర్కొనడంతోనే సుంకాలు విధించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో ట్రంప్ పదేపదే పెద్దన్న పాత్ర పోషించినట్లు ప్రకటించుకున్నారు. అయితే భారత్ దీనిని ఖండించింది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి కారణంగా ఆయన చూపాలరు. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపడానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయని తెలిపారు. బ్రిక్స్ కూటమిలో భారత్ కూడా సభ్యదేశంగా ఉంది. ఈ కూటమి అమెరికాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు- డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించాలనే లక్ష్యంతో ఉందని ఆయన భావిస్తున్నారు. ఇది ఆయనకు నచ్చని అంశం. మరొకటి.. ఉద్రిక్తతల తర్వాత భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఇది తానే చేశానని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకున్నారు. అయితే, కాల్పుల విరమణ చర్చల్లో మూడో దేశ ప్రమేయం లేదని భారత్ వాదిస్తోంది. దీనిపై ట్రంప్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ ట్రంప్ ప్రమేయాన్ని గుర్తించడంతో పాటు- .. నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ ప్రతిపాదనలు కూడా చేసింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో భారత వైఖరిని కూడా పలువురు ప్రశంసించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై అమెరికా ఒత్తిళ్లకు లొంగకపోవడం సరైన చర్యేనని అంటున్నారు. ఇకపోతే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ గడువుకు ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని న్యూదిల్లీ చర్చలు జరుపుతోంది. అయితే ఇవేవీ నిలవవని, ఇది అమెరికాకు కూడా నష్టం కలిగించేదే అని అంటున్నారు.

# పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

## దీంతో వ్యాపారంచేయాలని పాక్ తహతహ - విదేశీ పెట్టుబడుల ఆకర్శణకుప్రత్యేక కార్యాచరణ

**ఇస్లామాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):**

ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సింధూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచ కుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కాను న్నాయి. గిల్గిట్-బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి- బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్-స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

# 16ననే శ్రీకృష్ణాష్టమి పర్వదినం

## పండితుల నిర్ణయం

**తిరుమల,ఆగస్ట్14(సమయజ్యోతి):**

శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా - లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్దం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగస్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు. అయితే వైష్ణవాలయాల్లో మాత్రం అష్టమి తిథితో పాటు,రోహిణీ నక్షత్రం కూడా ఉండాలని అంటారు. అందుకే ప్రధాన వైష్ణవాలయాలతో పాటు, వైష్ణవ సంప్రదాయకులు అంతా సెప్టెంబర్‌లో గోకులాష్టమిని జరుపుకోబోతున్నారు.



# రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

**సుప్రీం తీర్పుతో దర్శన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్**

**హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం**

**ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న ధర్మాసనం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(సమయజ్యోతి):**

రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు.దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు- విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దీవాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది; ఇది యాంత్రిక పక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడించింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిందని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడింది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

**తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి**

**మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి**

**19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి**

**బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ**

**ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం**

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సమయజ్యోతి):

ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో



ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## సింగపూర్ తెలుగు సభలకు కెటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

## యూపిలో మాఫియ ఆగడాలకుచెక్

**యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు**

**ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం**

**పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ**

లక్నో,ఆగస్ట్14(సమయజ్యోతి):

యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

**తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు**

**పోలీస్ శాఖ,టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డిజిపి**

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు- పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు- తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ -2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ- మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటు-హక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్-20కి సవరణ చేశారు.

## బేగంబజార్‌లో కుప్పకూలిన పురాతన భవనం

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులు ఆ భవనం యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీ-సులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

**డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం**

**ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం**

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

## పెద్దమ్మ గుడి కూల్చివేతపై విచారణ

**అమ్మవారి విగ్రహం భద్రపర్చండి**

**కూల్చివేత వివరాలు తెలపాలన్న హైకోర్టు**

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం

**భూనిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలి**

**మక్తల్ తహసిల్కార్యాలయం వరకు రైతుల పాదయాత్ర**

మక్తల్,ఆగస్ట్14(సమయజ్యోతి):

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించేంతవరకు భూసేకరణ చేపట్టరాదని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజవర్గానికి చెందిన వందలాది మంది మక్తల్ మండలంలోని కాత్రేవపల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్ వార్ గ్రామాల రైతులు మక్తల్ తహసీల్ కార్యాలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు. జిల్లా భూ నిర్వాసితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించిన పాదయాత్రను అనుమతుల పేరిట పోలీసులు అడ్డుకొని రైతులను అడ్డుకున్నారు. పాదయాత్రకు నేషనల్ హైవే అథారిటీ- అనుమతులు కావాలంటూ దాదాపు నాలుగు గంటల వరకు కచ్‌వార్ గ్రామం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. చివరకు నారాయణపేట డీఎస్పీ లింగయ్య ఆంక్షలతో అనుమతి ఇవ్వడంతో పాదయాత్ర కొనసాగింది. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి డీపీఆర్, అనుమతులు లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగమేఘాలపై రైతుల వద్ద భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న శ్రీహరి నియోజకవర్గంలో రైతులకు కొడంగల్ మాదిరిగా పరిహారం ఎందుకు ఇప్పిస్తాలేరో బహిర్గత పరచాలన్నారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తూ బలవంతంగా భూసేకరణ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ అండగా ఉండడంతోపాటు-, రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటు-ందని పేర్కొన్నారు.

# భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 14.

భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను, సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ప్రాజెక్టు పై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు.కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈ లు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాభి శిల (బొడ్రాయి) ప్రతిష్టాపన

## ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా



:మండలంలోని ముడుమాల్ గత 12వ తేది నుండి మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.మూడవ రోజు గురువారం నాభి శిల (బొడ్రాయి)ను అలంకరణ, నాలుగు దిక్కుల తోరణాలు, జ్యోతి ప్రజ్వలన,విగ్నేశ్వర పూజ లు చేసి అనంతరం వేద పండితుల సన్నిధిలో హెూమాలు,క్షీర దివాసం జలస్నానాలు మంగళహారతులు చేసి వేద పండితుల మంత్రోచరణాల నడుమ వేదమంత్రాలు చదువుతూ గ్రామ పెద్దల సమక్షంలో నాభి శిల (బొడ్రాయి) ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన చేశారు. అదేవిధంగా గ్రామంలోని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పూజలో పాల్గొని మాట్లాడుతూ ముందుగా గ్రామస్తులకు బొడ్రాయి ప్రతిష్టాపన శుభాకాంక్షలు తెలియజేస్తూ బొడ్రాయిని ఊరి గ్రామ రక్ష రక్షకుడిగా కొలుచుకుంటామని, ఊరంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఎటువంటి అరిష్టాలు ఆటంకాలు జరగకుండా ఉండాలని, ఆ భగవంతుని దయవల్ల గ్రామానికి అన్నీ శుభాలే జరగాలని అన్నారు.అనంతరం గ్రామస్తులు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి,బిఆర్ఎస్ మండల యువ నాయకుడు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ వై. శివప్ప, అశోక్ గౌడ్, శ్రీను,ఈశ్వర్ గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు తో కలసి గురువారం సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి లు ఆదిలాబాద్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,సెలవులో ఉన్న అధికారులు,సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.లోతట్టు ప్రాంతాలు,వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.సెలవుల్లో వెళ్లిన అధికారులు,సిబ్బంది సెలవులను రద్దు చేయాలని తెలిపారు.భారీ వర్షాల వల్ల సహాయక చర్యలు పర్యవేక్షించేందుకుగాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.లోలెవెల్ బ్రిడ్జీలు,కాజ్‌వేలు,లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు.సీజన్లో వ్యాదులు,అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబధిత అధికారులు తదితరులు ఉన్నారు.






# భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు జలకళ

## మూసీకి వరదతో ప్రమాదకరంగా పలుప్రాంతాలు

## నీట మునిగిన పురానాపూల్ స్మశాన వాటిక

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలు నిండుకుండలా మారాయి. జంట నగరాలకు తాగు నీరు అందించే హిమాయత్ సాగర్ జలకళను సంతరించుకుంది. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో 9 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ డ్రోన్ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలకు మూసీ పరివాహకంలోని పలు కాలువలు పొంగుతున్నాయి. హిమాయత్ సాగర్ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో మూసీలో ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటిక నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియల కు విఘాతం కలిగింది. శవాలకు కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో తేలియాడుతున్నాయి. వర్షాల కారణంగా అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా వరద ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని తగ్గించడం కోసం మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరంతా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లోకి చేరుతుండటంతో నిండుకుండగా మారాయి. దీంతో జలమండలి అధికారులు.. హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలారు. దీంతో మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ ఉరకలెత్తుతోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియగూడ బైపాస్‌లోకి వరద రావడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. మూసీని అనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ ప్రవహిస్తోంది. మరోవైపు ముసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు.

# కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్దరణ

## ప్రభుత్వం స్పందన కోసం ఎదురుచూపు

## సుప్రీంలో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సమయజ్యోతి):

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది. ఉగ్రదాడిని, దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మాసనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు- చేసి, ఓ కచ్చితమైన సమయాన్ని నిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు. దీనికి చీఫ్ జస్టిస్ సమాధానం ఇస్తూ 'ప్రభుత్వం నుంచి ముందు స్పందన రానివ్వండి' అని అన్నారు. కాగా, 2023 డిసెంబర్ నెలలో సుప్రీంకోర్టు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2024 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. 42 సీట్లకు గానూ కూటమి ప్రభుత్వం 27 సీట్లు గెలిచింది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పా-టై సంవత్సరం అవుతున్నా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవటంపై సుప్రీం కోర్టులో వరుసగా పిటిషన్‌లు దాఖలు అవుతున్నాయి.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## దేశవ్యాప్తంగా 17 చోట్ల ఇడి సోదాలు

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు- ముంబయి, సూరత్, ఢిల్లీ, నోయిడా, జైపుర్, మధురై, కాన్పుర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు- ఫ్రీజ్ చేసినట్లు- ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు-, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ -క్రై-ం పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టు-బడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు- కాజేసినట్లు- ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు- గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు- గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

# సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్14(సమయజ్యోతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.



# ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ ని స్వాగతించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం లోని పెన్ గంగ గెస్ట్ హౌస్ కు చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు.అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో జిల్లాలో సంక్షేమ అభివృద్ధి పనుల తీరు పై సమీక్ష నిర్వహించారు.



# ఓటు చోర్.. గద్దె చోడో..

## కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ..

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారము ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసు ఆధ్వర్యంలో ఓటు చోర్ గద్దె.. చోడో కార్యక్రమాన్ని కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంగీతం శ్రీనివాస్, నాయకులు గడ్డం నరసయ్య. కాంగ్రెస్ పార్లమెంటరీ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు




# చేనేత అవార్డు గ్రహీతను సన్మానించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్నకు ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉత్తమ చేనేత అవార్డును అందజేశారు. అవార్డును అందుకున్న దేవరకొండ లక్షన్నను రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాశ్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్,పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరకొండ మోహన్, ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ కొంగరి భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జన్మదిన వేడుకలు

**సమయ జ్యోతి న్యూస్ గుడిహత్నూర్**

సమయ జ్యోతి సీనియర్ రిపోర్టర్ జన్మదిన వేడుకలు స్నేహితుల మధ్యలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జనుగూరు మహేష్ జునుగురు రమేష్ స్నేహితులు పాల్గొన్నారు



# అమరచింత శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పునః నిర్మాణానికి.

## 50 లక్షల ప్రొసీడింగ్ ను అందజేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పురాతన ఆలయానికి భూమి పూజ – మక్తల్ ఎమ్మెల్యేగా ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రిశిథిలాల నుండి శోభాయమాన ఆలయం వైపు %–% తెలంగాణ దేవాదాయ శాఖ నిధుల హస్తాంతరంభక్తుల కల సాకారం – శ్రీహరి సహకారంతో కొత్త రూపంలో వెలిసే ఆంజనేయస్వామి దేవాలయంగ్రామ ఆధ్యాత్మిక వారసత్వానికి మరింత మంత్రి చేతుల మీదుగా నూతన నిర్మాణానికి శ్రీకారంమక్తల్ నియోజకవర్గం, అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని అత్యంత పురాతనమైన శ్రీ. శ్రీ. ఆంజనేయస్వామి దేవాలయం పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమల మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై, భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్వయంగా దర్శించిన మంత్రి అప్పుడే ఆలయ పునర్నిర్మాణానికి హామీ ఇచ్చి,



మంత్రి పదవిలో ఉన్న వేళ ఆ మాటను నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా రూ.50 లక్షల నిధుల ప్రొసీడింగ్‌లు నేడు ఆలయ కమిటీ సభ్యులకు స్వయంగా అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని మంత్రి మాట్లాడుతూ "భక్తుల ఆరాధనకు, గ్రామ అభివృద్ధికి తోడ్పడే ప్రతి ప్రయత్నానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ నూతన ఆలయం భక్తులకి ఆధ్యాత్మిక శాంతి, గ్రామానికి గౌరవ ప్రతీకగా నిలుస్తుంది" అని అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి,టి. పి. సి. సి కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్, డి.ఎస్.పి.ఎం. రవీందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త గౌని మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ యాదవ్, వీరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పి.విష్ణు, దేవరకొండ మోహన్, ఆలయ కమిటీ నిర్వాహకులు తాటికొండ రమేష్, మెర్వ రాజు, ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కొట్టం వెంకటేశ్వర్ రెడ్డి, తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ సమక్షంలో జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారము ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు, కాంగ్రెస్ పార్లమెంటరీ కోకన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్త బండి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# మాజీ ఎంపీటీసీ ఎం. విష్ణు ను పరామర్శించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి ఎం. విష్ణు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అమరచింత పట్టణంలో శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పునః నిర్మాణం పూజ కార్యక్రమం అనంతరం మంత్రి మాజీ ఎంపిటిసి ఎం. విష్ణు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. నీకు నేను అండగా ఉంటాను మీ ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవద్దని అన్నారు. నిన్ను నేను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతాయని భరోసా ఇచ్చారు. వీరి వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి కల్లుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.శ్యామ్ కుమార్, దేవరకొండ మొహన్, పి. విష్ణుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మామిడి మధుబన్" లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఆదిలాబాద్ యందు వన మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సెకండ్ బెటాలియన్ యాపల్ గూడ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "మామిడి మధుబన్" లో 600 మామిడి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా,సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్,ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు బెటాలియన్ ఆవరణలో "మామిడి మధుబన్" పేరుతో ఏర్పాటు చేసిన విశాలమైన మామిడి తోటలో మొక్కలు నాటి,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.కార్యక్రమ అనంతరం బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించగల శిక్షణ పొందిన వంద మందితో ఎస్డిఆర్ఎఫ్ బృందం వరదల వంటి అత్యవసర సందర్భాల్లో ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన డెమో ను తిలకించారు.తర్వాత రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ,ప్రభుత్వ ఆస్తుల రక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందిన సిబ్బందిచే డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్దంగా ఉండేందుకు 24 గంటలూ అప్రమత్తంగా ఉండే బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాలు,వరదలు,విపత్తుల సమయంలో వీరు ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందించాలని అన్నారు.



# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**


జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. గురువారం రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమిని ఓజ్జల లావణ్య భర్త ఓజ్జల రాములు జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే సమక్షంలో అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామానికి చెందిన ఓజ్జల లావణ్య భర్త ఓజ్జల రాములు సర్వే నెంబర్ 61/47లో గల 4 ఎకరాల 2 గుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు.



# గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!



భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హోటల్, బ్రూక్లిన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## మా టీం స్వార్థంతోనే ఆడుతుంది

### పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్

వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన మూడో వన్డేలో పాకిస్తాన్ జట్టు ఘోర పరాజయం పాలైంది. 200 పరుగులకు పైగా భారీ తేడాతో ఓటమిని చవిచూడటంతో, మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఈ ఓటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జట్టులో ఆటగాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. వెస్టిండీస్‌తో పేలవమైన ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ జట్టుపై అక్తర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “మా కాలంలో మేమంతా ఒక జట్టుగా ఆడేవాళ్లం. దేశం కోసం గెలవడానికి ప్రయత్నించేవాళ్లం. ఒకరిపై ఆధారపడకుండా అందరూ తమ వంతు కృషి చేసేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత 10-15 ఏళ్లుగా ఆటగాళ్లు కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆడుతున్నారు. వారి సగటును పెంచుకోవడానికి మాత్రమే చూస్తున్నారు” అని అక్తర్ ఘాటుగా విమర్శించారు. “మీరు దేశం కోసం మ్యాచ్‌లు గెలవాలనే తపన చూపించాలి. ఇప్పటికైనా మీరు మారాలి. పరిస్థితులకు అనుగుణంగా ఆడడం నేర్చుకోవాలి. బంతి బాగా కదులుతున్నప్పుడు జాగ్రత్తగా ఆడాలి. మీరు వచ్చి ఆడే పిచ్ అది కాదు. ఆ పిచ్‌ను మీరు ఎక్కడికీ తీసుకెళ్లలేరు” అంటూ పాక్ బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరును ఎత్తిచూపారు. ఈ మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే అవుట్ అయ్యారు. దీంతో పాకిస్తాన్ జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, అంతకుముందు జరిగిన టీ20 సిరీస్‌ను పాకిస్తాన్ గెలుచుకోవడం గమనార్హం.

# వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ పలకనున్నాడా?



ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.

## టీమ్ డేవిడ్‌ను తీసుకోవాలని ఫ్రాంచైజీలకు సూచించా

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆస్ట్రేలియా పవర్ హిట్టర్ టీమ్ డేవిడ్‌ను తీసుకోవాలని ఫ్రాంచైజీలకు సూచించానని, కానీ తన మాటను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. టీమ్ డేవిడ్ ఫామ్‌లో లేదని, అతని ఆట దిగజారుతుందని ఫ్రాంచైజీలు అతన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదన్నాడు. ఆర్‌సీబీ మాత్రం రూ. 3 కోట్లకే ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను సొంతం చేసుకుందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మెగా వేలం గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ‘ఐపీఎల్ మెగా వేలానికి ముందే ఫ్రాంచైజీలకు నేను కొన్ని విషయాలపై సూచనలు చేశా. ముఖ్యంగా టీమ్ డేవిడ్‌ను తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని ఫ్రాంచైజీలకు చెప్పా. కానీ ఫ్రాంచైజీలు మాత్రం టీమ్ డేవిడ్ ఫామ్‌లో లేదని పట్టించుకోలేదు. టీ20ల్లో ఎత్తైన బ్యాటర్లదే హవా. వైడ్ లైన్‌లో ఎటువంటి మార్పులు తీసుకురాకపోతే వారే రాజ్యమేలుతారు. ఆర్‌సీబీ టీమ్ డేవిడ్‌ను తక్కువ ధరకే దక్కించుకొని ప్రయోజనం పొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్‌లో టీమ్ డేవిడ్‌ను ముందుకు పంపిస్తోంది.

## ఆసియా కప్ 2025కు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్!



ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఒక నెల కంటే తక్కువ సమయం ఉంది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనున్న ఈ టోర్నమెంట్ కోసం బీసీసీఐ ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. దీనికి ప్రధాన కారణం.. టీమ్ కెప్టెన్సీపై ఇంకా స్పష్టత లేకపోవడం. సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్ సరిగ్గా లేకపోవడంతో, కెప్టెన్ ఎవరు అవుతారనే దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సస్పెన్స్‌కు ఇప్పుడు తెర పడింది. ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని, శుభ్‌మన్ గిల్‌కు ఈ టోర్నమెంట్‌లో చోటు దక్కడం కష్టమేనని నివేదికలు చెబుతున్నాయి. భవిష్యత్తులో శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడనడంలో సందేహం లేదు, కానీ టీ20 కెప్టెన్సీ మాత్రం 2026 టీ20 ప్రపంచ కప్ తర్వాతే అతనికి దక్కే అవకాశం ఉంది.

## లియాండర్ పేస్ తండ్రి కన్నుమూత



హాకీ దిగ్గజం, ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) కన్నుమూశారు. ఆగస్టు 12న తీవ్ర అనారోగ్యంతో కోల్‌కతాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్టు సమాచారం. 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో వేస్ పేస్ సభ్యుడిగా ఉన్నారు. కుమారుడు లియాండర్ పేస్ టెన్నిస్‌లో అద్భుత విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. తుదిశ్వాస విడిచిన వేస్ పేస్? 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్న భారత హాకీ సభ్యుడు. వెస్?కు గత ఏప్రిల్‌లో 80 ఏళ్లు నిండాయి. మాజీ హాకీ దిగ్గజాన్ని కోల్పోవడంతో క్రీడా ప్రపంచం విచారంలో మునిగిపోయింది. హాకీతో పాటు, అతను క్రికెట్, ఫుట్‌బాల్ , రగ్బీ కూడా ఆడాడు. అద్భుతమైన క్రీడా వృత్తికి అతీతంగా మార్గదర్శకుల్లో ఒకరిగా వెస్‌ను అభిమానులు గుర్తుంచుకుంటారు. గోవాలో జన్మించినప్పటికీ, ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం కోల్‌కతాలో గడిపాడు. తన క్రీడా జీవితం తర్వాత అతడు స్పోర్ట్స్ మెడిసిన్ చదివాడు. అతడు స్పోర్ట్స్? అడ్మిన్?స్ట్రేషన్?లో కూడా పనిచేశాడు. అతడి ముఖ్యమైన సేవలలో ఒకటి డోపింగ్ నిరోధక అధికారిగా భారత క్రికెట్ నియంత్రణ మండలి లో ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ డేవిస్ కప్ జట్టుతో కూడా అతడు పనిచేశాడు. 1996-2002 వరకు రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. ఏథెన్స్ 2004 ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టుకు జట్టు వైద్యుడిగా కూడా పనిచేశాడు. ముఖ్యంగా, వెస్ కుమారుడు లియాండర్ కూడా 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు.“నిజమైన క్రీడా దిగ్గజం డాక్టర్ వెస్ పేస్ మరణించారు. మైదానంలో, వెలుపల ఆయన సాధించిన విజయాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్ కాంస్య విజేత జట్టు సభ్యుడిగా, ఆయన భారతదేశం గర్వపడేలా చేశారు. ఆయన వారసత్వం ఎప్పటికీ నిలిచి ఉంటుంది” అంటూ హాకీ ఇండియా రాసుకొచ్చింది.

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ...రజనీకాంత్

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున

## కథ కన్నా ..కథనంతో సాగించిన తీరు అద్భుతం





రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమీర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్ల్‌గూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్ధం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్ధంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్స్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది.

# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు



బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహా'లో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.




## కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్

బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలను కునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు.


## శ్రీవారి సేవలో పరమ్ సుందరి జంట

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని బాలీవుడ్ సినీ నటీనటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా దర్శించుకున్నారు. గురువారం ఉదయం తిరుమలకి చేరుకున్న వీరిద్దరూ నైవేద్య విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించి, పట్టు- వస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ర ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి'. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటు-ంది చిత్రయూనిట్. ఈ సినిమా హిట్టు- అవ్వాలని కోరుకుంటూ ఈ జంట తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిద్దరూ కలిసి తిరుమల దర్శనం చేసుకున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685